
APTEL/25/A2326

# ప్రజలకి చేరువ
సామాన్యుడి ఆయుధం




సంపుటి : 1 సంచిక : 43 | 16-10-2025 | ఎడిటర్: కుమార్ | పేజీలు : 4 | వెల 4 /-

Ongole | Srikakulam | Vizianagarm | Visakhapatnam | Rajahmundry | Kakinada | Elugu | Vijayawada | Guntur | Kurnool | Kadapa | Chittore | Warangal | Srikakulam | Hyderabad | Mehabubanagar

## 'వైద్య రంగంలో జగన్ సేవలను శత్రువులైనా అంగీకరించాల్సిందే'



❖మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరించి చంద్రబాబు ప్రభుత్వం ఘోర తప్పిదం చేస్తోందని మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత ధర్మాన ప్రసాదరావు ఆగ్రహం వ్యక్తం చేశారు.

❖దేశంలో ఎక్కడ లేని విధంగా ఒకేసారి వైఎస్ జగన్ 17 మెడికల్ కాలేజీలు తెచ్చారన్నారు.

❖పేద, మధ్య తరగతి ప్రజల ఆరోగ్యానికి వైఎస్ జగన్ అధిక ప్రాధాన్యత ఇచ్చారని ధర్మాన పేర్కొన్నారు మిగతా 2లో

## టెక్ ప్రపంచంలో ఏపీకి ఇదొక
# చారిత్రక రోజు

### విశాఖపట్నంలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు
### 15 బిలియన్ డాలర్ల భారీ పెట్టుబడి పెట్టనున్న టెక్ దిగ్గజం
### దేశానికి డేటా సెంటర్లు కొత్త రిఫైనరీల వంటివి

సముద్రగర్భ కేబుల్ ద్వారా ఆసియా దేశాలతో విశాఖ అనుసంధానం

వికసిత భారత్ లక్ష్య సాధనలో ఇదొక ముందడుగు అన్న కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్

282.6 బిలియన్ డాలర్ల పెట్టుబడులే లక్ష్యం

ఐటీలో అత్యున్నత అడ్వయిజరీ కౌన్సిల్


ఆంధ్రప్రదేశ్ టెక్నాలజీ రంగంలో ఒక చారిత్రక ఘట్టం ఆవిష్కృతమైంది.

టెక్ దిగ్గజం గూగుల్, విశాఖపట్నంలో భారీ డేటా సెంటర్‌ను ఏర్పాటు చేయనుంది.

ఈ పరిణామం రాష్ట్ర భవిష్యత్తుకే కాకుండా, దేశ డిజిటల్ ప్రగతికి కూడా అత్యంత కీలకమని మంత్రి నారా లోకేశ్ అభిప్రాయపడ్డారు.

టెక్ ప్రపంచంలో ఏపీకి ఇది ఒక చారిత్రక రోజని అభివర్ణించారు.

ఇక, ఈ ప్రాజెక్టు కోసం ఏకంగా 15 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టేందుకు గూగుల్ ముందుకొచ్చినట్లు కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు.



"డేటా సెంటర్లు దేశానికి కొత్త రిఫైనరీల వంటివి. విజనరీ నాయకుడు చంద్రబాబు నాయకత్వంలో మరిన్ని ప్రాజెక్టులు ఏపీకి రానున్నాయి" అని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

ఆంధ్రప్రదేశ్ టెక్నాలజీ రంగంలో ఒక చారిత్రక ఘట్టం ఆవిష్కృతమైంది. టెక్ దిగ్గజం గూగుల్, మిగతా 2లో

## విశాఖ ఏఐ రాజధానిగా మారుతుంది



▸▸గవర్నమెంట్ హాస్పిటల్‌లో అభివృద్ధిపై సమీక్షా సమావేశం నిర్వహించారు.

▸▸ప్రభుత్వ హాస్పిటల్‌లో ఏమేమి లోటుపాట్లు ఉన్నాయనే అంశంపై చర్చించారు.

▸▸హాస్పిటల్లో అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించామని.. తాము ఊహించిన దానికన్నా డాక్టర్లు ఎక్కువ అభివృద్ధి చేస్తున్నారన్నారు. మిగతా 2లో

## ప్రపంచానికి మరింతమంది ట్రంప్‌లు కావాలి

కాల్పుల విరమణ ఒప్పందం కుదర్చడంలో ట్రంప్ కీలక పాత్ర పోషించారన్న ఇజ్రాయెల్

ఇజ్రాయెల్ చట్టసభ కనేసెట్ స్టాండింగ్ ఒవేషన్



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు ఇజ్రాయెల్ ప్రభుత్వం కృతజ్ఞతలు తెలిపింది. ట్రంప్ వంటి వ్యక్తులు ప్రపంచానికి మరింత మంది అవసరమని ఆకాంక్షించింది. మిగతా 2లో

## మీరు చాలా అందంగా ఉన్నారు.. మెలోనీతో డొనాల్డ్ ట్రంప్

ఇటలీ ప్రధాని జార్జియా మెలోనీపై ట్రంప్ ప్రశంసల జల్లు

మీరు చాలా అందంగా ఉన్నారంటూ బహిరంగ వ్యాఖ్య




అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తనదైన శైలిలో మరోసారి వార్తల్లో నిలిచారు. ఇటలీ ప్రధానమంత్రి జార్జియా మెలోనీని ఉద్దేశించి ఆయన చేసిన కొన్ని సరదా మిగతా 2లో

## ఆఫ్ఘనిస్థాన్‌తో అన్ని బంధాలు కట్ చేసుకున్నట్టు పాకిస్థాన్ ప్రకటన


పాకిస్థాన్-ఆఫ్ఘన్ మధ్య ముదిరిన వివాదం

ఉగ్ర సంస్థలకు ఆఫ్ఘన్ ఆశ్రయం కల్పిస్తోందన్న పాకిస్థాన్



పాకిస్థాన్, ఆఫ్ఘనిస్థాన్ మధ్య సరిహద్దుల్లో ఉద్రిక్తతలు తారస్థాయికి చేరాయి. ఈ నేపథ్యంలో ఆఫ్ఘన్‌తో ఉన్న అన్ని రకాల ప్రత్యక్ష, పరోక్ష సంబంధాలను పూర్తిగా నిలిపివేస్తున్నట్లు పాకిస్థాన్ సంచలన మిగతా 2లో

## కిషన్ రెడ్డి గారూ... ఎన్ని ఓట్లతో ఓడిపోతారు?..
## మీ గౌరవం ప్రమాదంలో ఉంది



❄కిషన్ రెడ్డిపై మరోసారి రాజాసింగ్ సంచలన వ్యాఖ్యలు

❄జూబ్లీహిల్స్ లో ఎన్ని ఓట్లతో ఓడిపోతారని ప్రశ్న

❄ఓడిపోయాక కేంద్ర పెద్దలకు ముఖం ఎలా చూపిస్తారని ప్రశ్న

కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని లక్ష్యంగా చేసుకుని గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ మరోసారి తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో పోటీ చేస్తే ఎన్ని ఓట్ల తేడాతో ఓడిపోతారని కిషన్ రెడ్డిని ఆయన సూటిగా ప్రశ్నించడం పార్టీ వర్గాల్లో కలకలం రేపింది. కిషన్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న సికింద్రాబాద్ పార్లమెంట్ సెగ్మెంట్ పరిధిలోనే జూబ్లీహిల్స్ మిగతా 2లో

## ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఒక రాజకీయ
# శకం ముగిసింది

### యువత జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి
### ఉమ్మడి నల్గొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కంచుకోట
### భారతదేశంలో నల్గొండ లో గెలుపు అరుదైన గెలుపు
### కాంగ్రెస్ పార్టీ దినదిన అభివృద్ధి చెందుతుంది

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఒక రాజకీయ శాఖ ముగిసింది అని తెలంగాణ రాష్ట్ర పౌరసరఫరాల నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు.

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డిసిసి కార్యవర్గ సమావేశంలో ఆయన పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత సన్న బియ్యం పంపిణీ, రేషన్ కార్డుల పంపిణీ, ఫ్రీ బస్సు, రైతులకు ధాన్యం కొనుగోలు విషయంలో ఇలా అన్నిట్లోనూ కాంగ్రెస్ ప్రభుత్వం ముందు ఉంది అని తెలిపారు.

ఉమ్మడి నల్గొండ జిల్లాలో కాంగ్రెస్ పార్టీని బలంగా నిలబెడతామని తెలిపారు.

ఎస్సారెస్పీ ప్రాజెక్టుకు రాంరెడ్డి దామోదర్ రెడ్డి పేరును ముఖ్యమంత్రి ఖరారు చేశారని రెండు రోజులలో జీవో వస్తుందని తెలిపారు.

తొందర్లోనే గోదావరి జలాలు సూర్యాపేటకు తీసుకొని వస్తామని తెలిపారు.

దానివలన ఆ నీళ్లు ఈరోజు ఈ ఉమ్మడి నల్గొండ జిల్లాకు వస్తున్నాయని తెలిపారు.

ఎస్సారెస్పీ నీళ్ల కోసం రాంరెడ్డి దామోదర్ రెడ్డి రక్త దర్పణం చేశారని తెలిపారు.

ఉమ్మడి నల్గొండ జిల్లాలో కాంగ్రెస్ పార్టీని బలంగా నిలబెడతామని తెలిపారు.

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఒక రాజకీయ శాఖ ముగిసింది అని తెలంగాణ రాష్ట్ర పౌరసరఫరాల నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ మిగతా 2లో

**ఉమ్మడి నల్గొండ జిల్లాలో కాంగ్రెస్ పార్టీని బలంగా నిలబెడతామని తెలిపారు. ఎస్సారెస్పీ ప్రాజెక్టుకు రాంరెడ్డి దామోదర్ రెడ్డి పేరును ముఖ్యమంత్రి ఖరారు చేశారని రెండు రోజులలో జీవో వస్తుందని తెలిపారు. ఎస్సారెస్పీ నీళ్ల కోసం రాంరెడ్డి దామోదర్ రెడ్డి రక్త దర్పణం చేశారని తెలిపారు.**



## మాగంటి సునీతని
# అవమానిస్తారా..



⌘జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతను మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్‌లు అవమానించారని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ధ్వజమెత్తారు.

⌘మంత్రులకి అసలు మానవత్వం ఉందా...? అని ప్రశ్నించారు శ్రీనివాస్ గౌడ్.

⌘ప్రజల నుంచి వచ్చిన స్పందనతో మాగంటి సునీత కన్నీళ్లు పెట్టుకున్నారని చెప్పుకొచ్చారు.

హైదరాబాద్ : జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతను మంత్రులు మిగతా 2లో

## సాంకేతికతతో నూతన
# ఆవిష్కరణలు వస్తున్నాయి

### రాష్ట్ర చరిత్రలో సువర్ణ అధ్యాయం

గూగుల్ డేటా సెంటర్‌ను విశాఖలో ఏర్పాటు చేసేందుకు ఒప్పందం శుభ పరిణామమని హోం మంత్రి వంగలపూడి అనిత అన్నారు.

రాష్ట్ర చరిత్రలో ఇదొక సువర్ణ అధ్యాయంగా అభివర్ణించారు.

గూగుల్ డేటా సెంటర్ రాకతో ఉత్తరాంధ్ర ప్రపంచ పటంలో నిలవనుందన్నారు.



గూగుల్ డేటా సెంటర్‌ను విశాఖలో ఏర్పాటు చేసేందుకు ఒప్పందం శుభ పరిణామమని మిగతా 2లో

## హిందూ, ముస్లిం అందరూ కలిసి హైదరాబాద్‌ను కాపాడుకోవాలి



కాంగ్రెస్ గెలిస్తే మీ ఇండ్ల మీదకి బుల్డోజర్లు వస్తాయని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు సంచలన వ్యాఖ్యలు చేశారు.

హైడ్రా బంద్ కావాలంటే మాగంటి సునీతమ్మ గెలవాలి. లేదంటే నేను ఇండ్లు కూలగొట్టినా నన్నే గెలిపించారు అని ఇంకా ఇండ్లు కులగొడుతాడని ఆరోపించారు.

జూబ్లీహిల్స్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో హరీశ్‌రావు పాల్గొని ప్రసంగించారు.

కాంగ్రెస్ గెలిస్తే మీ ఇండ్ల మీదకి బుల్డోజర్లు వస్తాయని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు మిగతా 2లో

## విద్యుత్ ఉద్యోగుల ఆందోళనపై
# కూటమి ప్రభుత్వ మొండి వైఖరి తగదు

### విద్యుత్ ఉద్యోగుల నిరవధిక సమ్మెకు కాంగ్రెస్ పార్టీ పూర్తి మద్దతు

ప్రభుత్వ మొండి వైఖరి వల్లే ఉద్యోగులు సమ్మెకు దిగారని షర్మిల విమర్శ

జేఏసీ నేతలను వెంటనే చర్చలకు పిలిచి డిమాండ్లు పరిష్కరించాలని డిమాండ్

27 వేల మంది కాంట్రాక్టు సిబ్బందిని విలీనం చేయాలని ప్రభుత్వానికి సూచన

పెండింగ్‌లో ఉన్న డీఏలు, అపరిమిత వైద్య సదుపాయం అమలు చేయాలని విజ్ఞప్తి



ఆంధ్రప్రదేశ్‌లో విద్యుత్ ఉద్యోగులు మంగళవారం నుంచి చేపడుతున్న నిరవధిక సమ్మెకు కాంగ్రెస్ పార్టీ తన సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఉద్యోగుల డిమాండ్ల పట్ల రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న మొండి వైఖరి సరికాదని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రంగా విమర్శించారు. మిగతా 2లో

# కాంట్రాక్టర్ నిర్లక్ష్యం విద్యార్థులకు శాపం !

**- పిచ్చికుక్కల దాడి విద్యార్థినీలకు గాయాలు!!**
**- బాలికల హాస్టల్ ప్రహరీ గోడ నిర్మించాలి**

రావికమతం ప్రజలకి చేరువ ప్రతినిధి

మరుగుదొడ్ల మరమ్మతులకు ఉన్న ప్రహారీని కూలగొట్టిన గుత్తేదారు దానిని నిర్మించకుండా విడిచిపెట్టడంతో విద్యార్థినిలకు ఇబ్బందికరంగా తయారయింది. కూలిన ప్రహరీ వద్ద గ్రీన్ మేట్ కట్టడంతో అది రంధ్రం పడి కుక్కలు చోరపడి విద్యార్థినీలను గాయపరుస్తున్నాయి. పనోడు పందిరి వేస్తే కాకులు పడగొట్టిన చందంగా మరుగుదొడ్ల నిర్మాణానికి ఉన్న ప్రహారీని గుత్తేదారు కూల దోస్తే అధికారులు పట్టించుకోకపోవడంతో విద్యార్థినీలకు శాపంగా మారింది అనక తప్పదు. అనకాపల్లి జిల్లా రావికవితం మండల కేంద్రంలో బిసి బాలికల వసతి గృహం లో నెలకొన్న సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. వసతిగృహానికి ప్రహరీ గోడ లేకపోవడంతో ఈనెల తొమ్మిధిన12 మంది బాలికలను పిచ్చికుక్కలు దాడి చేశాయి. వసతి గృహంలో మరుగుదొడ్లు మరమ్మత్తులు చేయడం కోసం ఉన్న ప్రహరీ గోడను లారీ వెళ్లేటట్టుగా ప్రహరీ గోడను కూల్చివేశారు. గ్రీన్ మేట్ కట్టి చేతులు దులుపుకున్నారు. దీనితో ఈ మెట్ కన్నం పడి పిచ్చి కుక్కలు చొరబడ్డాయి పిల్లలపై దాడి



చేశాయి. జిల్లా అధికారులు హాస్టల్లో సందర్శించారు. నేటికీ వారం రోజులు అవుతున్న ప్రహరి గోడ నిర్మించలేదు. తక్షణమే కలెక్టర్ జోక్యం చేసుకొని ప్రహరీ గోడ కూల్చివేసిన కాంట్రాక్టర్ చేత తిరిగి ప్రహరీ నిర్మాణం చేయించాలని ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ఈ విషయంపై ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ జిల్లా కలెక్టర్ కి ఈనెల 13 న ఫిర్యాదు చేశారు. తక్షణమే అధికారులు ప్రహరీ గోడ నిర్మాణం చేసి బాలికలకు రక్షణ కల్పించాల్సిందిగా సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు కే గోవిందరావు. గిరిజన సంఘం మండల నాయకులు పాడి అప్పారావు కోరారు.

# బల్క్ డ్రగ్ ఉద్యమంపై నిర్బంధాన్ని ఖండించండి

రావికమతం
ప్రజలకి చేరువ ప్రతినిధి

సిఐటియు, కెవిపిఎస్. వ్యవసాయ కార్మిక సంఘం. ఆదివాసి గిరిజన సంఘం 5వ షెడ్యూల్ సాధన కమిటీ ప్రజా సంఘాల పిలుపుమేరకు బల్క్ డ్రగ్ పారుకునే రద్దు చేయాలని ఉద్యమంపై నిర్బంధాన్ని ఖండించాలని " రావికమతం మండల కేంద్రంలో చీమలపాడు. పి కొట్నాబెల్లి గర్నికం గ్రామాల్లో నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటి జిల్లా ఉపాధ్యక్షురాలు వి సత్యవతి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కే గోవిందరావు. గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గేమిల వాసు కెవిపిఎస్




మండల కార్యదర్శి సిహెచ్ సూరిబాబు మాట్లాడుతూ నక్కపల్లి మండలం రాజయ్యపేట వద్ద ప్ర పర్యావరణం ప్రజలకు నష్టం కలిగించే బల్క్ డ్రగ్ పార్క్ కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిందని. ఈ బల్క్ డ్రగ్ పార్క్ ని రద్దు చేయాలని ఆందోళన చేస్తున్న మత్స్యకారులపై రాష్ట్ర ప్రభుత్వం నిర్బంధ చర్యలు చేపడుతుందని. ప్రజలు ,పర్యావరణం నష్టం కలిగించే బల్క్ డ్రగ్ పరిశ్రమ వలన మత్స్యకారులకు ఉపాధి కోల్పోతారని, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు దీర్ఘకాలిక రోగాల బారిన పడతారని. ఇప్పటికె తానాం, తాడి, అచ్యుతాపురం ప్రాంతంలో మందులు పరిశ్రమల వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని. కాకినాడ తీరం తొండంగి వద్ద వచ్చిన బల్క్ పరిశ్రమని అక్కడ మత్స్యకారులు, రాజకీయ పార్టీలు వ్యతిరేకించడంతో రాజయ్యపేట తీసుకొచ్చారని. దీనిని రద్దు చేయాలని పోరాడుతున్న ప్రజా సంఘాల నాయకులు పైన నిర్బంధాన్ని ప్రయోగిస్తున్నారని కావున వెంటనే అనుమతులు రద్దు చేయాలని. మత్స్యకారులపై నిర్బంధాన్ని ఆపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు గేమిలి రాజు సింగారపువలసయ్య పాల్గొన్నారు.

# సంక్షేమ హాస్టల్ కు శాశ్వత భవనాన్ని ఏర్పాటు చేయాలి

**- ఇరుకు గదుల్లో ఉండలేక ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు**
**- 90 మందికి రెండే బాత్రూమ్ లు, అరుభయటే స్నానాలు**
**- జిల్లా అధికారులు హాస్టల్లపై దృష్టి సారించాలి**
**- సిపియం పార్టీ నాయకులు బడుగు**

(హనుమంతునిపాడు/కనిగిరి ప్రజలకి చేరువ)

హనుమంతునిపాడు మండలంలోని ఎస్సీ బాలుర వసతి గృహం అరకొర సౌకర్యాలతో నడుస్తుందని దీనికి శాశ్వత భవనాన్ని ప్రభుత్వం మంజూరు చెయ్యాలని సిపిఎం ప్రాంతీయ కమిటీ కన్వీనర్ బడుగు వెంకటేశ్వర్లు జిల్లా అధికారులకు విజ్ఞప్తి చేశారు.





బుధువారం మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర హాస్టల్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వసతిగృహం ఇనుప రేకుల నివాసంలో నడుస్తుందని ఎండల తీవ్రతకు ఒక విద్యార్థి కూడా హాస్టల్లో ఉండటానికి అవకాశం లేదన్నారు. మొత్తం 90 మంది విద్యార్థులు నాలుగు ఇరుకుగదుల్లో ఉంటున్నారని ఒక్కొక్క గదికి ఒక ఫ్యాన్ మాత్రమే ఉందని సరైనటువంటి వసతులు లేవన్నారు. స్టోర్ రూమ్స్ సైతం వర్షం వస్తే కారే పరిస్థితి ఉందని తెలిపారు. 90 మంది విద్యార్థులకు రెండు బాత్రూములు మాత్రమే ఉన్నాయని స్నానాలు ఆరు బయట చేయాల్సి వస్తుందని 90 మంది విద్యార్థులకు సరిపడంత నీటి వసతి లేదన్నారు. హాస్టల్ లోపల మురికి తోటి కాలువలు నిండి ఉన్నాయని పారిశుధ్యం సక్రమంగా లేదని దోమల బెడద తీవ్రంగా ఉంటుందని తెలిపారు. వారానికి ఒకటి లేదా రెండు సార్లు మాత్రమే మంచినీళ్లు సాగరు సప్లై జరుగుతుందని ఆ నీళ్లను నింపు పెట్టుకొని వారాంతరం వాడుకుంటున్నా దీనివల్ల జలుబు దగ్గు జ్వరాలు లాంటి అనారోగ్య కారణాలకు గురవుతున్నారని విద్యార్థులు తెలిపినట్టు ఆయన పేర్కొన్నారు. సంక్షేమశాఖకు చెందిన జిల్లా అధికారులు స్పందించి వెంటనే హాస్టల్ల సమస్యను తీర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చైతన్య, ఏలియ, రాజు పాల్గొన్నారు

# వ్యక్తిగత పరిశుభ్రత తోనే సంపూర్ణ ఆరోగ్యం

**- ఎంపీడీవో రామాంజనేయులు**

కొండిపి ప్రజలకి చేరువ ప్రతినిధి

వ్యక్తిగత పరిశుభ్రత తోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని కొండేపి మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి రామాంజనేయులు అన్నారు. ఆకాశం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలం లోని ముప్పవరం గ్రామపంచాయతీ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు బుధవారం వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల శుభ్రత పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విద్యా అభ్యసించడమే కాకుండా వ్యక్తిగత పరిశుభ్రత పై దృష్టి సారించాలని అదేవిధంగా పరిసరాలు



పరిశుభ్రంగా ఉండే విధంగా కృషి చేయాలని, విద్యార్థులు అవగాహన పెంపొందించుకోవడమే కాకుండా వారి తల్లిదండ్రులకు వారి చుట్టుపక్కల వారికి అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సర్పంచ్, పాఠశాల ఉపాధ్యాయులు, పంచాయితీ కార్యదర్శి కె. రత్నప్రభ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ ఆశయ సాధనకు కృషి చేద్దాం

**- మాడుగుల ఎమ్మెల్యే బండారు**

చీడికాడ ప్రజలకి చేరువ ప్రతినిధి



బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి దివంగత నేత నందమూరి తారకరామారావు ఎనలేని కృషి చేశారని, అటువంటి నేత ఆశయ సాధనకు కృషి చేయాలని మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి కోరారు. బుధవారం అనకాపల్లి జిల్లా చీడికాడ మండలం లోని, బి సింగవరం అప్పలరాజు పురం గ్రామాల్లో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహాలను మాడుగుల మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు, వెలమ కార్పొరేషన్ చైర్మన్ పి వి జి కుమార్లతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల కష్టాలు బాధలు తెలుసుకున్న ఎన్టీఆర్ పార్టీని ఏర్పాటు చేసి రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో నడపడమే కాకుండా రైతాంగాన్ని, విద్య వైద్య పరంగా అభివృద్ధి బాటలు వేశారన్నారు. అటువంటి మహానేత ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన అడుగుజాడల్లో నడవాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా కోరారు. కార్యక్రమంలో మండలంలోని టిడిపి జనసేన బిజెపి నేతలు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నకిలీ మద్యం పై గర్జించిన మాజీ మంత్రి ఆదిమూలపు

సింగరాయకొండ ప్రజలకు చేరువ ప్రతినిధి

కొండపి నియోజకవర్గం సింగరాయకొండ మండల కేంద్రములో నకిలీ మద్యం తయారీ కి వ్యతిరేకంగా మాజీ మంత్రి, కొండపి నియోజకవర్గ సమన్వయకర్త వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పిఏసి సభ్యులు డాక్టర్ ఆదిమూలపు సురేష్ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ భారీ ఎత్తున నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ నాయకులు నకిలీ మధ్యాన్ని తయారు






చేస్తూ ప్రభుత్వం ద్వారా రాష్ట్రం లో మద్యం దుకాణాల్లో ఏదేచ్చగా అమ్ముకుంటూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని, వేలకోట్ల సొమ్ము దండుకుంటూ టీడీపీ నాయకులు అక్రమార్జనకు తెరతీశారన్నారు,ఎన్నికల్లో చంద్రబాబు నాణ్యమైన మద్యం తక్కువ ధరకు అంటూ హామీ ఇవ్వడం అంటే అక్రమ మద్యం తయారు చేసి అమ్ముకోవడమా అని ప్రశ్నించారు. రాష్ట్రం లోని ప్రతీ పల్లెలో బెల్టు షాప్ లు వేలం జరుగుతున్న కూటమి ప్రభుత్వం చూసి చూడనట్టు ఉందని ఏద్దేవా చేశారు. ఈ నిరసన కార్యక్రమములో కొండపి నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సంపూర్ణ ఆరోగ్యం కోసం చేతులు పరిశుభ్రంగా ఉంచాలి

**- మున్సిపల్ కమిషనర్ పి.కృష్ణ మోహన్ రెడ్డి**

కందుకూరు ప్రజలకి చేరువ ప్రతినిధి




సంపూర్ణ ఆరోగ్యంగా ఉండడం కోసం ప్రతిరోజూ చేతులను పరిశుభ్రంగా కడుక్కొని ఆరోగ్యంగా ఉండాలని మునిసిపల్ కమీషనర్ పి.కృష్ణ మోహన్ రెడ్డి అన్నారు. బుధవారం గార్లపేట రోడ్డులోని ఆదర్శ పాఠశాలలో స్వచ్ఛ భారత్ మిషన్ లో భాగమైన డేటాల్ బానేగా స్వస్త్ ఇండియా క్యాంపెయిన్, డేటాల్ స్కూల్ హైజీన్ ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్, రికెట్ సంస్థ, సార్డ్స్ సంస్థ అద్వర్యంలో మోడల్ పాఠశాలలో ప్రపంచ చేతులు కడుక్కునే దినోత్సవ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ విద్యార్డులు ఖచ్చితంగా ప్రతిరోజూ చేతులు శుభ్రంగా కడుక్కోవడం అలవాటు చేసుకోవాలన్నారు. అంటువ్యాధుల వ్యాప్తిని నివారించాకుండా ప్రతి రొజూ చేతులు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. విద్యార్డులు ప్లాస్టిక్ కవర్ల వినియోగం వల కలిగే నష్టాలను కుటుంబ సభ్యులకు వివరించి నార, గుడ్డ సంచులను వాడేలా చూడాలన్నారు. ప్రిన్సిపాల్ పద్మావతి మాట్లాడుతూ విద్యార్థులు చేతులు కడుక్కునే ఏడు దశల పద్ధతి నేర్చుకుని పరిశుభ్రత ప్రాముఖ్యతను వివరించారు. అందరూ కలసి "నేనే మార్పు" అని సంకల్పం వ్యక్తం చేసి పరిశుభ్రత అవగాహనను పెంచే బాధ్యత స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ మాస్టర్ అథ్లెట్ సిల్వర్ మెడల్ (సౌత్ కొరియ) డోలా శ్యామల దేవి, డేట్టోల్ బనేగా స్వస్థ ఇండియా స్టేట్ ప్రాజెక్ట్ మేనేజర్ ప్రహశిత్, లక్ష్మి, శానిటరీ ఇన్స్పెక్టర్ నాయబ్ రసూల్, విద్యార్థులు పాల్గొన్నారు.

# కలాం...! మీ సేవలకు సలాం..!!

**- ఘనంగా అబ్దుల్ కలాం జయంతి వేడుకలు**

**కందుకూరు ప్రజలకి చేరువ ప్రతినిధి**



భారతరత్న, ప్రపంచ ప్రఖ్యాత క్షిపణి శాస్త్రవేత్త , ఆచార్యులు ,రచయిత, దివంగత రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి బుధవారం స్థానిక టిఆర్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉన్న కలం విగ్రహానికి ప్రిన్సిపల్ షేక్ నాగూర్ వలి అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కలాం జయంతిని ప్రపంచ విద్యార్థుల దినోత్సవం గా జరుపుకోవడం ము దా వహము అన్నారు.ఉన్న స్థితి నుండి అత్యున్నత స్థితికి ఎదిగిన ఏపీజే అబ్దుల్ కలాం జీవితం నేటి విద్యార్థి లోకానికి ఆదర్శం కావాలని ఆయన ఆకాంక్షించారు. వ్యక్తి నిరుపమాన స్థానంలో నిలబడాలంటే, క్రమశిక్షణ అత్యంత ముఖ్యమని కలాం జీవితం తెలియజేస్తుందన్నారు. ముస్లిం ఐక్యవేదిక ఆధ్వర్యంలో కలాం జీవిత విశేషాలపై వక్తృత్వ పోటీలు నిర్వహణ:

కందుకూరు ముస్లిం ఐక్యవేదిక అధ్యక్షులు షేక్ మహబూబ్ బాషా, ఉపాధ్యక్షులు ఈఎం నయీ ముల్లా ఆధ్వర్యంలో బుధవారం భారత మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా టిఆర్ఆర్ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను వి. సుచరిత, టి. సాత్విక, సిహెచ్. అఖిల శ్రీ కైవసం చేసుకున్నారు. వీరికి మెమొంటోలు, సర్టిఫికెట్లను ప్రిన్సిపల్ నాగూర్ వలి అందజేశారు. కార్యక్రమంలో విశ్రాంత ఎస్సై షేక్ షబ్బీర్ అహ్మద్ ,ఏపీఆర్జేసీ విశ్రాంత ప్రిన్సిపల్ ఆకుల శ్రీను, ఎస్బిఐ రిటైర్డ్ మేనేజర్ కటకం మధుసూదన్ రావు, ఆర్టీసీ ఉద్యోగులు షేక్ రహమతుల్లా, ఎం. సాలార్ బేగ్ పాల్గొన్నారు

# వరి లో సమగ్ర యాజమాన్య పద్ధతులు తప్పనిసరి





**- ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ భవాని**

**అనకాపల్లి ప్రజలకి చేరువ ప్రతినిధి**

ప్రస్తుతం వరి పిలక మరియు అడుగుపోట్ట దశ లో ఉన్నా యనీ. సస్యరక్షణ పద్ధతులు తప్పనిసరిగా ఉండాలని అనకాపల్లి వ్యవసాయ పరిశోధన క్షేత్రం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ భవాని తెలిపారు. జిల్లాలోఅక్కడక్కడ ఆకుముడత పురుగు ఆశించిందని, కొన్ని పొలాల్లో పొటాషియం లోపం గమనించామని అనకాపల్లి ప్రాంతం వ్యవసాయ పరిశోధన సంస్థ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్. బి. భవాని అన్నారు.ఎలమంచిలి మండలంలో ఎలమంచిలి, కట్టుపాలెం, , రాంబిల్లి మండలం లోని దిమిలి, కట్టుబోలు, మురకాడ గ్రామాల్లో, అచ్యాతాపురం మండలం లోని హరిపాలెం ,కొండకర్ల, గ్రామాలలో, శాస్త్రవేత్తల బృందం, వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి పర్యటించింది. బీసీటీ-కృషి విజ్ఞాన కేంద్రం సాయిల్ సైంటిస్ట్ శాస్త్రవేత్త డా. బి. శ్రీహరి రావు రాంబిల్లి మండల వ్యవసాయ అధికారిణి సి .సుమంత , యలమంచిలి వ్యవసాయ అధికారి మోహనరావు, అచ్యాతాపురం మండలం వ్యవసాయ అధికారి శంకర్ గోవింద్ లతో కూడిన బృందం ప్రస్తుత వరి పంటలను పరిశీలించారన్నారు.ముదురు ఆకులు అంచుల నుంచి పసుపు రంగుకు మారడం ద్వారా పొటాషియంలోపం గమనించామని, సవరణకు పొట్ట దశలో వున్న వరి పంట కు 15 కిలోల యూరియా ం 20 కిలోల మ్యూరేట్ ఆఫ్ పొటాష్ ఎకరాకు చల్లాలని సూచించారు.లోతట్టు ప్రాంతాలలో ఆకు చుట్టు పురుగు (కేస్ వార్మ్) ఎక్కువగా గమనించామన్నారు. ఈ పురుగు ఆకులను కత్తిరించి, ఆకుపచ్చని పదార్థాన్ని గోకితిని వేయడం వలన ఆకులు తెల్లగా మారిపోతున్నాయని వివరించారు. నియంత్రణకు ఎసిఫేటు మందు 1.5 గ్రాములు /లీటరు నీటిలో కలిపి) పొలంలో నీటిని తీసివేసి బాగా తడిచేలా పిచికారి చేసుకోవడం ద్వారా నియంత్రించవచ్చునని తెలిపారు.వరిలో ఆకునల్లి ఉధృతంగా ఆశించిడం గమనించడం జరిగింది దీని నివారణకు డైమిథయేట్ లేదా పిప్రోనిల్ లేదా ప్రొఫెనోఫాస్ 2మిల్లీ లీటరు/ ఒక లీటర్ నీటికి లేదా స్పైరో మెసిఫిన్ 1 మిల్లీ లీటరు ఒక లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలనీ తెలియజేశారు. రాంబిల్లి మండలం కట్టా మ్రి గ్రామం లో ఎం టి యు 1224 రకం వరి లో ఎలుకల సమస్య ఉన్నట్లు గుర్తించారు.ఈ ఎలుకల నివారణకు రైతులు అందరూ కలిసి సమగ్ర నివారణ చర్యలను తీసుకోవాలని సూచించారు. బ్రో మో డైలోన్ డైలాగ్ అనే ఎలుకల మందు తో విషపు ఎరను ( 960 గ్రాముల వరి నూకలు: 20 గ్రాముల ఎలుకల మందు: 20 మిల్లీ లీటర్ల నువ్వుల నూనెతో కలిపి) తయారు చేసి ఎకరానికి 15-20 చోట్ల పొలం గట్ల పై ఎలుకల కన్నాల దగ్గర 15 రోజుల కొకసారి చొప్పున పెట్టుకోవాలని సూచించార్ను మోతాదుకు మించి ఎరువులను వాడడం ద్వారా చీడపీడల ఉధృతి పెరిగే అవకాశం ఉందని, అలాగే నియంత్రించటం కూడా కష్టమవుతుందని, కాబట్టి నిర్దేశించిన మోతాదులో మాత్రమే ఎరువులు వాడాలని రైతులకు వివరించారు.పొట్ట దశలో వున్న వరి పంటను సుడి దోమ ఆశించే అవకాశం ఉన్నందున వీలైనంత వరకు



పొలాల్లో నిల్వ ఉన్న నీరు బయటకు తీసి ఆరబెట్టి తరువాత నీరు పెట్టాలన్నారు. దోమను గమనించిన వెంటనే పై మెట్రో జోన్ 0.6 గ్రాములు/లీటరు నీటికి (120 గ్రాముల/ ఎకరానికి) లేదా దీనాతో ప్రాన్ ఏ0.4 గ్రాములు/ లీటర్ నీటికి (80 గ్రాములు/ఎకరానికి ) లేదా త్రిఫ్లుమేజోపురిన్ఏ 0.48 గ్రాములు/ లీటరుకు ( 96 గ్రాములు/ ఎకరాకు) కలిపి మొక్కల మొదళ్ళ పై పిచికారీ చేసుకోవాలన్నారు. ఈ క్షేత్ర సందర్శనలో అభ్యుదయ రైతులు పి శ్రీనివాసరావు, పి వీరవంకట సూర్యనారాయణ, , పి వెంకీ నాయుడు గ్రామ వ్యవసాయ సహాయకులు రాజ్ కుమార్, మేఘన పాల్గొన్నారు.


# అక్రమంగా చెట్లు

## నరికివేత అడ్డుకున్న విఆర్ఓ

**- అక్రమార్కులపై కేసు నమోదు**







**చోడవరం ప్రజలకి చేరువ ప్రతినిధి**

అనకాపల్లి జిల్లా చోడవరం మండలంలోని నరసయ్య పేటకు చెందిన (లక్ష్మీపురం రోడ్డు) లక్ష్మీగార్డెన్స్ వద్ద రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెట్లను బుచ్చయ్యపేటకు చెందిన గాడి ఈశ్వరరావు బుధవారం ఇష్టానుసారం నరుకుతున్నాడు. నరికిన చెట్లను ఎప్పటికప్పుడు రవాణా చేసేందుకు ట్రాక్టర్ను వెంట తెచ్చుకొన్నాడు. విషయం తెలుసుకున్న స్థానికులు కొందరు అడ్డుకున్నప్పటికీ ఫలితం లేకపోయింది. నరసయ్యపేట సర్పంచ్ స్థానిక ఎమ్మెల్యే పర్మిషన్ ఉంది అంటూ మొండికేశాడు. చివరకు లక్ష్మీపురం సర్పంచ్ ఆదిగణపతి నాయుడు, వార్డ్ మెంబర్ రాజు, తాళ్లపరెడ్డి వీరు నాయుడు, భూతనాధు నాని కుమారు అడ్డుకొని, నరసయ్య పేట రెవెన్యూ అధికారి (విఆర్ఓ)కు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదులపై స్పందించి సంఘటన స్థలానికి చేరుకున్న విఆర్వో, అక్రమంగా చెట్లు నరికిన బుచ్చయ్యపేటకు చెందిన గాడి ఈశ్వరరావు పై కేసు నమోదు చేసి, ట్రాక్టర్ తో బాటు, పనిచేస్తున్న కూలీలపై కేసు నమోదు చేసినట్టు వీ.ఆర్వో. శ్రీనివాసరావు తెలియజేశారు. సకాలంలో స్పందించి చర్యలు తీసుకున్న విఆర్ఓ ను పలువురు అభినందిస్తున్నారు. ఇదేవిధంగా ప్రతి ఉద్యోగి ఫిర్యాదు చేసిన వెంటనే స్పందిస్తే అక్రమ రవాణాలను అరికట్టడానికి వీలు కలుగుతుందని పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేశారు. ఈ అక్రమాలకులపై కఠిన చర్యలు తీసుకుంటే ఉన్న చెట్లను నరికేందుకు భయపడతారని అధికారులు దిశలో దృష్టి సారించాలని, ఎమ్మెల్యే పేరు చెప్పిన వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# దేవరాపల్లి పంచాయతీలో ఇంటి పన్నులు మాయం...

**- దోషులపై చర్యలు తీసుకోవాలి**

**దేవరాపల్లి ప్రజలకి చేరువ ప్రతినిధి**



దేవరాపల్లి,పంచాయతీలో ఇంటి పన్నులు వసూళ్లలో జరిగిన అవి నీతి పై సమగ్రమైన దర్యాప్తు జరిపించి అసలు దోషులను ఖైది చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు డి వెంకన్న డిమాండ్ చేసారు బుధవారం అయిన వీలేకర్ల సమాశంలో మాట్లాడారు మునగపాక నుంచి దేవరాపల్లికి బదిలీ పై వచ్చిన బిల్ కలెక్టర్ మరో మారు వక్రబుద్ధికి పాల్పుడ్డారని తెలిపారు దేవరాపల్లి గ్రామ ప్రజల కష్టాన్ని అదికార పార్టి నాయకులు అండ దండలతో ఇంటి పన్నులు రూపంలో వసూళ్ళు చేసుకుని ప్రభుత్వానికి చెల్లించ కుండా స్వాహా చేశారని తెలిపారు ఇందులో ఇతర సిబ్బంది హస్తం ఉన్నట్లుగా స్పష్టంగా అర్థమౌతుందని తెలిపారు ఈ విషయమై స్థానిక పంచాయతీ కార్యదర్శి అనంత ఉమాదేవి, ఎంపీడీవో ఎంవి సువర్ణరాజు వేర్వేరుగా జిల్లా పంచాయతీ అధికారికి లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేసిన అదికార పార్టి అండ దండలు ఉండడంతో ఈ బాగోతం ఆలస్యంగా వెలుగులోకి వచ్చిందని తెలిపారు రికార్డులను, బీరువా తాళాలను సైతం నేటి వరకు అప్పగించ లేదన్నారు. వాటిని స్వాధీనం చేసుకు నేందుకు స్థానిక పంచాయతీ ఈవో అనంత ఉమాదేవి చేసిన పలు ప్రయత్నాలు ఫలించ లేదన్నారు గతఏడాది ఇంటి పన్ను సొమ్ము రూ.6 లక్షలే జమ చేసారని అన్నారు దేవరాపల్లి పంచాయతీలో గత ఆర్థిక సంవత్సరం రూ.13 లక్షల మేర ఇంటి పన్ను వసూలు కావాల్సి ఉండగా గతే డాది అక్టోబర్ నుంచి ఈ ఏడాది మే 25 వ తేదీ వరకు రూ.6 లక్షలు మేర మాత్రమే బ్యాంక్ లో జమ అయ్యిందని తెలిపారు మిగిలిన సొమ్ములో ఎంత మేర వసూలు అయ్యిందో సమగ్రమైన దర్యాప్తు జరిపితే తప్పపూర్తి స్థాయిలో స్పష్టత రాదన్నారు పంచాయతీలో ఇప్పటికే ఇరిగేషన్ భూములకు గ్రామ కంఠాలకు ఇంటి నిర్మాణ అనుమతులు పేరిట పెద్ద ఎత్తున కొందరు అన ధికారికంగా వసూళ్లకు పాల్పుడు తున్నారని తెలిపారు గతంలో కూడా బాత్ రూములు కుంభకోణంలో పంచాయతీ ఇ ఓ సస్పెండ్ అయ్యారని గర్తు చేసారు ఇలా ఎంతో మంది అది కారపార్టి నాయకులు చేతుల్లో బలై పోతున్నారని తెలిపారు ఈ నేపథ్యంలో తాజాగా వెలుగు లోకి వచ్చిన అవినీతి ఆరోపణలతో పంచాయతీలో సర్వత్రా చర్చ నీయాంశంగా మారిందని దీన్ని అన్ని కోణాల్లో సమ గ్రంగా దర్యాప్తు చేపడితే నిధులు దుర్వి నియోగంతో సహా 2024- 2025 ఆర్థిక సంఘం నిదులు కూడా అవినీతి బట్ట బైలు అవుతుందని తెలిపారు ఈ అవినీతి వెనుక ఎవరెవరి హస్తాలు ఉన్నాయో ఉన్నతాధికారులు విచారించి నిగ్గు తేల్చాలని అసలు దోషులను ఖైదీ చేయాలని వెంకన్న డిమాండ్ చేసారు

# జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో గ్లోబల్ హ్యాండ్ వాషింగ్ డే

**కనిగిరి ప్రజలకి చేరువ ప్రతినిధి**

ప్రపంచ చేతులు కడుక్కునే దినోత్సవం సందర్భంగా జన విజ్ఞాన వేదిక ప్రకాశం జిల్లా శాఖ ఆధ్వర్యంలో కనిగిరి పట్టణం లో యం.పి.పి.యస్ ఉర్దూ పాఠశాల, 8, 9 వ వార్డు సచివాలయాలలో, అంగన్వాడి కేంద్రాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమాలలో జన విజ్ఞాన వేదిక జాతీయ ఉపాధ్యక్షులు షేక్ గయాజ్ భాష, ప్రకాశం జిల్లా ప్రధాన కార్యదర్శి డా!! కె టి సి పాపారాయుడు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చేతులు పరిశుభ్రంగా కడుక్కోవడం ద్వారా డయేరియా, టైఫాయిడ్, వైరల్ ఇన్ఫెక్షన్లు, కోవిడ్-19 వంటి అనేక వ్యాధులను నివారించవచ్చని తెలిపారు. భోజనం చేయడానికి ముందు, మరుగుదొడ్డికి వెళ్లిన తర్వాత, బయట నుంచి వచ్చినప్పుడు సబ్బుతో కనీసం 20 సెకండ్లు చేతులు కడుక్కోవాలని సూచించారు.విద్యార్థులు చేతులు కడుక్కోవడం పై డెమో కార్యక్రమాలు, పోస్టర్లు, నినాదాలు, నిర్వహించారు. చిన్నారుల్లో పరిశుభ్రతపై చైతన్యం పెంపొందించేందుకు అంగన్వాడీ కేంద్రాల్లో ప్రత్యేక అవగాహన సమావేశాలు చేపట్టారు."శుభ్రమైన చేతులు ఆరోగ్యమైన జీవితం"అనే




నినాదంతో ప్రతి ఇంటిలోనూ, ప్రతి పాఠశాలలోనూ పరిశుభ్రత సంస్కృతిని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్య క్రమంలో జన విజ్ఞాన వేదిక సభ్యులు కనిగిరి గ్రంథ పాలకుడు షేక్ షరీఫ్, ఉర్దూ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. జైనాభి, అంగన్వాడి సూపర్వైజర్ కె.సుమతి, మహిళా పోలీస్ పి మల్లీశ్వరి, ఏ. యన్.యం బి. గౌస్ బీ, అంగన్వాడి లు పి. అను రాధ, షేక్. రిజ్వాన, ఆషా వర్కర్ లు బి. ద్వారక, షేక్ రెహానా, విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మాగుంట కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఫిరోజ్

**కనిగిరి ప్రజలకి చేరువ ప్రతినిధి** ప్రకాశం జిల్లా ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసుల రెడ్డి కి కనిగిరి టౌన్ అధ్యక్షులు షేక్ ఫిరోజ్ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు, ఈ కార్యక్రమంలో తెలుగు యువత అధ్యక్షులు అచ్చాల రవి, సీనియర్ నాయకులు నాదెళ్ల తిరుపతి రావు,మాజీ కో ఆప్షన్ సభ్యులు షేక్ షరీఫ్, ముస్లిం మైనారిటీ వైస్ ప్రెసిడెంట్ షేక్ ఖాజా, టౌన్ ప్రధాన కార్యదర్శి నాగ పాతూరు, వార్డు అధ్యక్షులు, పిల్లి కిరణ్ కుమార్ రెడ్డి, రామ సుబ్బా రెడ్డి ,కో క్లస్టర్ ఉండేలా శ్రీనివాసులు రెడ్డి,యూనిట్ ఇంచార్జ్ నీలిశెట్టి అంజి నాయుడు, బూత్ ఇంచార్జ్ ఇలియాస్, యూత్ కార్యదర్శి మురళి పాల్గొన్నారు.



